# జ్ఞాని సన్నిధిలో

ఓ జ్ఞానితో సంభాషణ

సద్గురు జగ్గీ వాసుదేవ్

ఎమెస్కో

# విషయసూచిక

అధ్యాయం–1

అనుగ్రహం 11

అధ్యాయం–2

ఆవిష్కరణ 14

అధ్యాయం–3

ఆంతరంగ స్వాతంత్ర్యం 65

అధ్యాయం–4

మతం – సామరస్యం 123

అధ్యాయం–5

మార్గం 168

అధ్యాయం–6

గురు పాదాల చెంత 209

అధ్యాయం–1

# అనుగ్రహం

**ధ్యా**నలింగ ఆలయం కట్టినప్పటి నుండీ, సద్గురుతో అప్పుడప్పుడూ జరిగే సత్సంగాలకు ఆలయ ప్రాంగణం ఇష్టమైన వేదికయింది. మినుకు నక్షత్రాల రాత్రి చీకటిని, ఆలయం లోంచి వచ్చే పలుచని కాంతి మాత్రమే తగ్గిస్తోంది. గురువు గారి అనుగ్రహం స్వీకరించటానికి ఆశ్రమవాసులు మ్రోగించే యాదృచ్ఛికమైన భేరీ నాదాలు రసమయ వేదికను కూర్చాయి.

ఎప్పుడూ కూడబెట్టుకోవడమే మనసు యొక్క ప్రవృత్తి. ప్రాథమిక దశలో ఉన్నప్పుడు అది వస్తువులను కూడబెట్టుకోవాలనుకుంటుంది, ఇంకొంచెం పరిణతి చెందాక జ్ఞానాన్ని కూడబెట్టుకోవాలనుకుంటుంది. భావోద్వేగాలు బలీయమైతే అది మనుషులను చేరదీస్తుంది, దాని మౌలిక తత్వం కూడబెట్టుకోవాలనుకోవడం. మనసు కూడబెట్టుకునే స్వభావం కలది, ఎప్పుడూ ఏదో ఒకటి కూడబెట్టుకోవాలనుకుంటుంది. మనిషి ఎప్పుడైతే ఆధ్యాత్మిక మార్గంలో ఉన్నానని అనుకోవడం లేక నమ్మడం మొదలుపెడతాడో, ఇక అతని మనసు ఆత్మజ్ఞాన మనబడేదాన్ని ప్రోగు చేసుకోవడం మొదలు పెడుతుంది. అది గురువు గారి మాటలు పోగుచేయడమే కావచ్చు, అది ఏమి ప్రోగుచేసినా – అది కూడబెట్టుకునేది ఆహారమైనా, మనుషులనైనా, జ్ఞానమైనా, తెలివైనా; ఏది కూడబెడుతున్నారు అన్నది కాదు – ఎవరికైనా ఈ కూడబెట్టుకొనే అవసరం ఉందంటే, వారికి ఒక కొరత ఉందని అర్థం. బంధాలు లేని జీవిలోకి ఈ కొరత, కొరత ఉందన్న భావం వచ్చిందంటే, దానికి కారణం, ఎక్కడో 'మీరు' కాని కొన్ని పరిమితులతో మిమ్మల్ని మీరు గుర్తించుకున్నారని అర్థం.

కావలసినంత ఎరుకను, అంతకు మించి నిరంతర సాధనను, ఎవరైనా తమ జీవితంలోకి తెస్తే నెమ్మదిగా ఈ పాత్ర పూర్తిగా ఖాళీ అవుతుంది. ఎరుక ఈ పాత్రను ఖాళీ చేస్తుంది. సాధన ఈ పాత్రను శుభ్రం చేస్తుంది. ఈ రెండు దృక్పథాలు